

'ఉపాధి' వేతన వెతలు

- సిబ్బందికి అందని జనవరి వేతనం
- మెటీరియల్ కాంపోనెంట్ నిధులకు ఆమోదం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ సిబ్బందికి జనవరి నెల జీతం ఫిబ్రవరి నెలాఖరు వచ్చినా అందలేదు. ప్రతినెల ఉపాధి హామీ పథకంలో పని చేసే ఉద్యోగులకు సిబ్బందికి వేతనాలు సరిగ్గా అందడం లేదు. మెటీరియల్ కాంపోనెంట్ కింద చేసిన పనులకు హడావిడిగా నిధులను విడుదల చేయడం పట్ల ఉపాధి హామీ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎపిడిలు, ఎపిఒలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు సబార్డినేట్లు డ్రైవర్లు, లతోపాటు వాటర్ షెడ్ సిబ్బంది కలుపుకొని దాదాపుగా 544 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరికీ ప్రతి నెల జీతాల సక్రమంగా చెల్లించడం లేదు. ప్రతి రెండు నెలలకు ఒకసారి జీతాలను విడుదల చేస్తున్నారు. వాస్తవానికి ఉపాధి హామీ సిబ్బందికి వేతనాల చెల్లింపునకు ప్రత్యేకంగా బడ్జెట్ ప్రతి ఏడాది కేటాయిస్తుంటారు. అడ్మినిస్ట్రేషన్ కాస్ట్ కింద ఉపాధి హామీ పథకంలో వారి వేతనాల చెల్లింపుకు ఇతర కార్యాలయ నిర్వహణకు నేరుగా బడ్జెట్ విడుదలవుతుంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడ్మినిస్ట్రేషన్ కాస్ట్ కింద కేటాయించిన నిధులను కూడా పక్కదారి పట్టిస్తున్నారు. ఉపాధి హామీ సిబ్బంది వేతనాలకు కేటాయించిన బడ్జెట్ నిధులు వేరే వాటికి మళ్లించడంతో ప్రతి నెల వేతనాలు సరిగ్గా విడుదల కావడం లేదు. వేతనాలు సరిగ్గా విడుదల కాకపోవడంతో ఉద్యోగులు కుటుంబాలను అప్పులు చేసి చేతి బదులుతో నెట్టికొస్తున్నారు. ఇప్పుడు మెటీరియల్ కాంపోనెంట్ కింద చేసిన పనులకు హడావిడిగా బిల్లులు చెల్లించాలని పేరుతో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కర్నూలు జిల్లాకు సంబంధించి రూ.6 కోట్ల నిధులను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవడం పట్ల సిబ్బంది మండిపడుతున్నారు. కాంపోనెంట్ పనుల కింద చేపట్టిన నిర్మాణ పనులకు బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం ఆమోదముద్ర వేయడం తీరును నిరసిస్తున్నారు. అది చేయవద్దని కాదు జీతం ఎందుకు ఇవ్వడం ఏదని ప్రశ్నిస్తున్నారు. ప్రతినెలా వేతనం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని పలువురు సిబ్బంది ప్రజాశక్తి దృష్టికి తెచ్చారు. తమకు నెలనెలా వేతనాలను సక్రమంగా చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని సదరు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని జీతాల చెల్లింపు జాప్యం లేకుండా చూడాలని విన్నవించుకున్నారు.





జడ్పి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- జడ్‌పి సమావేశంలో ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా-పారిశుధ్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, నందికొట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన ఐదేళ్లలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మొదటి సంవత్సరంలో రాష్ట్ర పునర్వ్యస్థీకరణకు సంబంధించిన సమస్యలు, రాజధాని, పారిశ్రామిక వాడలు, పోలవరం ప్రాజెక్ట్ పనులు, రాయలసీమ ప్రాంతానికి సంబంధించి వివిధ ప్రాజెక్టులు అన్నీ సగంలో వదిలివేయడం వాటిని సరిదిద్దే లోపు కరోనా లాంటి విపత్కర పరిస్థితులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వాలు ఏవి కూడా వారి పరిపాలన సమయంలో ఇటువంటి సమస్యలు ఎదురుకోలేదన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం మానిఫెస్టోను ఒక గ్రంథంగా భావించి ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మానిఫెస్టోలో చెప్పినట్లుగా 99 శాతం హామీలు అమలు చేసిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం మనదేనన్నారు. అయినప్పటికీ గతంలో కంటే మెరుగ్గా జిల్లా పరిషత్‌కు ఏడాదికి రూ.10 కోట్లకుపైగా నిధులు మంజూరు చేశామని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13 కోట్ల కు పైగా నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు. వీటికితోడు సీనరేజ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. తాగునీటి అంశంపై సమీక్షలో భాగంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు తక్కువగా పడినందున ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. సమస్యలు రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, వసతి గృహాల్లో నీటి సమస్య రాకుండా వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభ్యులు లేవనెత్తిన తాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జడ్పిటిసి, ఎంపిపిలు తాగునీటి సమస్యను ప్రస్తావించిన నేపథ్యంలో గ్రామాల్లో బోర్లను అద్దెకు తీసుకోవడం, ఉన్న బోర్లను ఫ్లషింగ్, డీపెనింగ్ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వాటికి సాధ్యం కాకపోతే ట్రాన్స్‌పోర్టేషన్ అమలు చేయాలన్నారు. పెన్షన్లకు సంబంధించి కొంతమందికి మంజూరు కాలేదని జడ్పిటిసిలు మంత్రి దృష్టికి తీసుకురాగా,కొత్త పెన్షన్లు ప్రతి ఏడాది జూన్ నెల లోపు, డిసెంబర్ నెల లోపు మంజూరు అవుతాయన్నారు. అలా డిసెంబర్ నెలలోపు దరఖాస్తు చేసుకొని, అర్హత ఉండీ రాకపోయినట్లయితే, వారి వివరాలు ఇవ్వాలని, వాటిని పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి జడ్పిటిసిలకు వివరించారు. పంటలకు ఒక తడి నీరు ఇవ్వాలని నందికొట్కూరు ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు హంద్రీ నీవా నుంచి నీటిని విడుదల చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడటం వల్ల కర్నూలు నంద్యాల జిల్లాల్లో పూర్తిగా తగ్గిపోయి తాగునీటి సమస్యలు ఏర్పడుతుందని , ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జలజీవన్ మిషన్ కింద ఎన్నడూ లేని విధంగా కర్నూలు జిల్లాకు రూ.530 కోట్లు నంద్యాల జిల్లాకు రూ.300 కోట్లు మంజూరయ్యాయని ఈ నిధులను వినియోగించి పనులను సక్రమంగా చేయాలని చైర్మన్ సూచించారు.

వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

అనంతరం జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ ల వార్షిక బడ్జెట్ 2024 - 2025 , సవరణ బడ్జెట్ 2023-2024 లను ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదాన్ని పొందారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా పరిషత్‌కు నిధులు వస్తున్నాయని తెలిపారు. గతబడ్జెట్‌ను ప్రస్తుత బడ్జెట్‌కు తేడాలను వివరించారు. 2022-23 లో రూ.12.17 కోట్లు, 2023 -24 లో 11.14 కోట్లు, 2024 -25 లో రూ.13 కోట్లు నిధులు కేటాయించామన్నారు. ఓల్డ్ జడ్పీ బిల్డింగ్ లను లీజుకి ఇచ్చే అంశంపై స్టాండింగ్ కమిటీలో చర్చించామని ఆ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని చైర్మన్ తెలిపారు.

మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు సన్మానం

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌కు, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, నందికొట్కూరు శాసనసభ్యులకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ అధ్యక్షతన సన్మానం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి ఎంపీ, ఎమ్మెల్యేల, సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి సహకారంతో రూ.150 కోట్లతో జగన్నాథ గట్టుపై క్లస్టర్ యూనివర్సిటీ వినూత్నమైన డిజైన్ లతో నిర్మించడం జరిగితోందని, ఇదే ప్రదేశంలో దాదాపు 250 ఎకరాల స్థలం లో నేషనల్ లా యూనివర్సిటీని నిర్మించడానికి త్వరలో ముఖ్యమంత్రివర్యులు భూమి పూజ చేయనున్నారని చైర్మన్ తెలిపారు.



మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న జడ్‌పి చైర్మన్ పాపిరెడ్డి

టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలన

ప్రజాశక్తి-మద్దికెర

టమోటా ప్రాసెసింగ్ యూనిట్ స్థలాన్ని పత్తికొండ ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మి బుధవారం పరిశీలించారు. పత్తికొండలోని సర్వే నెంబర్ 286 మూడు ఎకరాల భూమిని టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారని అన్నారు. వైసిపి నాయకుడు బనగాని శ్రీనివాసులు నాగిరెడ్డి, రెవెన్యూ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్స్ విజయ్, భాస్కర్, గురుస్వామి, మండల సర్వేయర్ నారాయణ, గ్రామ సర్వే బీరప్ప, డిప్యూటీ తహశీల్దార్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

23న జాబ్ మేళా

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఈనెల 23న కర్నూల్ నగరంలోని సికాంప్‌లోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. డిగ్రీ ఆపై కోర్సులు చదివిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు.

కాటసానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
- రాజకీయ పార్టీలు, జర్నలిస్టు, ప్రజా సంఘాల డిమాండ్ - కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనాడు కార్యాలయం పై దాడి చేయించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు, జర్నలిస్టు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దాడి చేసిన ఎమ్మెల్యే అనుచరుల పైన నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశాయి. ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో ఎపిడబ్ల్యూజెఎఫ్, ఎపియుడబ్ల్యూజె జర్నలిస్టు సంఘాలతో పాటు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, టిడిపి, సిపిఐ, జనసేన పార్టీలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట ఎన్‌టిఆర్ సర్కిల్లో రాస్తారోకో చేపట్టేందుకు యత్నించిన జర్నలిస్టు సంఘాల నాయకులు జర్నలిస్టు ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అడ్డుకొని నిలువరించారు. కొంతసేపు పోలీసులకు వారికి తోపులాట కొనసాగింది. అనంతరం ధర్నా నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు, రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యేలు కోట్ల సుజాతమ్మ, గౌరుచరిత, టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌరు వెంకట్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నాయకులు చంద్రమోహన్, పి.చంద్రయ్య, ఎపిడబ్ల్యూజే నాయకులు నాగరాజు, శ్రీనివాసులు గౌడ్ , కొండప్ప మాట్లాడుతూ ఇటీవల కాలంలో మీడియాపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇటీవలనే ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్‌పై వైపిపి గుండాలు చేసిన దాడి ఘటన మరవకముందే కర్నూలులో ఈనాడు కార్యాలయంపై ఎమ్మెల్యే కాటసాని అనుచరులు దాడి చేయడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే కాటసానిపై వార్తలను ప్రచురించారని ఈనాడు కార్యాలయం పై దాడిగా పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావత్రం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న నాయకులు



సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట : వైసిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైసిపి కోడుమూరు నియోజవర్గం సమన్వయకర్త, కుడా ఛైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. ఉల్చాల గ్రామంలో అట్టహాసంగా గ్రామ సచివాలయం, ఆర్‌బికె సెంటర్, వైఎస్ఆర్ హెల్త్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులను కల్పించారని తెలిపారు.అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటేశ్వరమ్మ, జడ్పిటిసిలు ప్రసన్నకుమార్, జడ్పిటిసి మౌలాలి, సర్పంచి మాధవి, ఎంపిటిసి మంజుల,కర్నూలు మండల ఉపాధ్యక్షులు నెహమియా, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్, అగ్రికల్చర్ ఏవో విశ్వనాథ్, డాక్టరు విజయ మాధురి, ఏవో భాస్కర్ నాయుడు,వైసిపి సచివాలయం కన్వీనర్ సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు

ప్రజాశక్తి-సి బెళగల్ : మండలంలోని చింతమాను పల్లెలో బుధవారం మారెమ్మ దేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి ఇంటి నుండి బోనాలతో మారెమ్మ గుడి దగ్గరకు ఊరేగింపుగా వెళ్లారు. బంధువుల, మిత్రుల రాకపోకలు పెరగడంతో సందడి నెలకొంది. ఎస్ఐ సిబ్బంది అక్కడ నిఘా వేసి గట్టి చర్యలు చేపట్టారు. సర్పంచి , పంచాయతీ అధికారులు ప్రజలకు, భక్తులకు నీటి కొరత లేకుండా తగు దృష్టి సారించారు.

ఓటమి భయంతోనే మీడియాపై దాడి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఈనాడు కార్యాలయం పై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని అనుచరులు దాడికి పూనుకున్నారని డిసిసి అధ్యక్షులు కె.బాబురావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనాడు కార్యాలయం పైన అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు పోలీసులు ఉండగానే దాడికి పూనుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు.

గుర్తు తెలియని బాలుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- వెల్దుర్తి : వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి గ్రామం సమీపానగల పొలంలో గుర్తు తెలియని బాలుడు చెట్టుకి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వయసు సుమారు 15 సంవత్సరాలుంటుంది. ఇతని వివరాలు తెలియాల్సి ఉంది. పై ఫోటోలో ఉన్న బాలుని వివరాలు తెలిసినవారు ఫోన్ నెంబరు 9121101118 కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.



ప్రతిమాతృభాష గొప్పదే : విసి సాయిగోపాల్

పజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భాష అనేది ఒక ప్రాంతానికి చరిత్రకు సాంస్కృతిక జీవనానికి ప్రాతినిత్యం వహిస్తుందని, ప్రతి మాతృభాష గొప్పదేనని ఆ భాషలో సర్వ విషయాలు సర్వ విజ్ఞానం ఉంటాయని క్లస్టర్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. కర్నూలు కెవిఆర్ కళాశాలలో తెలుగు శాఖ, నవ్యాంధ్రరచయిత్రు సంఘం (నరసం), తెలుగు భాష వికాస ఉద్యమం, సాహితీ సదస్సు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలను వేశారు. ఆచార్యసాయిగోపాల్ మాట్లాడుతూ ఉపాధి కోసం ప్రపంచ అవగాహన కోసం మనకు ఆంగ్లం వంటి ఇతర భాషలు అవసరమే కానీ ఈ నేపథ్యంలో తెలుగును మర్చిపోవద్దన్నారు. విశేషమైన భావ వ్యక్తీకరణ సామర్థ్యం కలిగిన భాష మన తెలుగుఅని తెలిపారు. సభాధ్యక్షులు వివి డాక్టర్ వివిఎస్ కుమార్ మాట్లాడుతూ అనేక యాసలు, సామెతలు, జాతీయాలు, నానుడులను తెలుగు భాష కలిగి ఉందన్నారు. విశిష్ట అతిథులు కురాడి చంద్రశేఖర కల్కూర మాట్లాడుతూ చరిత్రలో ఎన్నో దేశాలు తమ మాతృభాష పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నాయని, అభివృద్ధి పరంగా ముందంజలో ఉన్నాయని, అది మనం గమనించాలన్నారు. జెఎస్ఆర్‌కె శర్మ, నరసం అధ్యక్షులు కావెం సుబ్బలక్ష్మమ్మ మాట్లాడుతూ భాష ప్రాముఖ్యత వివరించారు. మన జాతి ఉనికికి భాష ఆధారం అన్నారు. డాక్టర్ జయలక్ష్మి నాయుడు సౌజన్యంతో విద్యార్థులకు ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.2000, ద్వితీయ రూ.1500 తృతీయ రూ,1000, ప్రోత్సాహక బహుమతి రూ.500 డిగ్రీ ఇంటర్మీడియట్ స్థాయిలో పదిమందికి జ్ఞాపిలు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రజానాట్యమండలి అధ్యక్షులు బసవరాజు , సుబ్బరాయుడు తెలుగు పాటలను చక్కగా ఆలపించి సభికులను ఆకట్టుకున్నారు. మాంటిసోరి కెవిఆర్ విద్యార్థులు నృత్య గానాలతో తెలుగు ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమాన్ని డాక్టర్ దండిపోయిన పార్వతి దేవి నిర్వహించారు. ప్రసిద్ధ రచయిత అజీజ్, షేక్షావలి, శాంతి సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు జ్యోతిర్మయి, డాక్టర్ లత, జయసుశీల, డాక్టర్‌నాగమ్మ, మణికంత, జయలక్ష్మి, విజయలక్ష్మి , ఇందిరా, రఘు పాల్గొన్నారు.


కెవిఆర్ కళాశాలలో క్లస్టర్ యూనివర్సిటీని విసిని సన్మానిస్తున్న నిర్వహకులు

పత్రికా కార్యాయంపై దాడికి నిరసన

ఎపిడబ్ల్యూజెఫ్ ప్రజా సంఘాల ధర్నా -పార్టీలు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో అరాచకం, రౌడీల పాలనా సాగుతోందని, జర్నలిస్టులు రాసే వార్తలకు భయపడిపోతూ సహించలేక జర్నలిస్టులపై పత్రిక కార్యాలయాలపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని ఎపిడబ్ల్యూజెఎఫ్, యువజన, విద్యార్థి, టిడిపి, జనసేన సంఘాల నాయకులు విమర్శించారు. పత్తికొండ నియోజకవర్గం మద్దికెరలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, కర్నూలు ఈనాడు కార్యాలయంపై వైసిపి గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం కల్లూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. హాజరైన ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు పి.చంద్రయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్, బిసివై పార్టీ జిల్లా కన్వీనర్ కంది వరుణ్ కుమార్ యాదవ్, టిడిపి మండల అధ్యక్షులు రామాంజనేయులు, జనసేన నాయకులు, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎస్.రమణ గౌడ్ మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు వారు చేస్తున్న దుర్మార్గాలపై జర్నలిస్టులు వార్తలు రాస్తే సహించలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఇది తట్టుకోలేక ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై దాడులు అధికం అయ్యాయని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ గుండాలను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువత, విద్యార్థి లోకాన్ని కలుపుకొని జర్నలిస్టులు చేసే పోరాటానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. జర్నలిస్ట్ లు తమ విధుల్లో భాగంగా ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యలో వారధిలా ఉంటూ పాలకులు చేస్తున్న అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలను చైతన్యం చేసే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారని, అలాంటి జర్నలిస్ట్ వార్తలు రాస్తే వైసిపి నాయకులు బయపడుతున్నారన్నారు.

ఈ నేపథ్యంలో దాడులు,అక్రమ కేసులతో జర్నలిస్ట్ లపై ఉక్కు పాదం మోపుతూ వైసిపి ప్రభుత్వం నియంత పాలన సాగిస్తుందని అన్నారు. టిడిపి మండలం మాజీ కన్వీనర్ కె.రామాంజనేయులు, పెద్దటేకూర్ మాజీ ఎంపిటిసి యాగంటయ్య, టిడిపి మైనారిటీ నాయకులు సులేమాన్, ప్రసంగించారు. ఎపిడబ్ల్యూజెఫ్ పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ, జిల్లా నాయకులు చంద్రమోహన్, మధుసూదన్ రావు, మల్లికార్జున యాదవ్, శ్రీరాములు, మండలం కమిటీ కార్యదర్శి ఎం.పరమేష్ కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు మాలిక్, జనార్దన్, మధు, శ్రీరాములు, శేఖర్, శివ, మండలం జర్నలిస్టులు, టిడిపి నాయకులు కె.భాస్కర్ రెడ్డి,కె.సురేష్,ఇ.పుల్లయ్య గౌడ్,చిన్న మద్దిలేటీ,టి. రాజశేఖర్, సిపిఎం నాయకులు ఎన్.గోపినాథ్, శ్రీనివాసులు, ఎస్.రమ గౌడ్, డివైఎఫ్ నాయకులు వై.శంకర్, బి.వెంకటేష్, ఎన్.రాజు,సుధీర్ కుమార్, అంద్రయ్య, ఎం.పృథ్వి కుమార్, బి.శేఖర్,ఎఐకెఎస్ శ్రీనివాసులు, రజక సంఘం న్యూ సిటీ కార్యదర్శి శేషాద్రి, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు



కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపిడబ్ల్యూజెఫ్ ప్రజా సంఘాల ధర్నా

జంట హత్యల కేసులో ఇద్దరికి ఉరిశిక్ష

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

ఇద్దరు మహిళలను హత్యచేసిన కేసులో కర్నూలు నగరంలోని ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకుకు ఉరిశిక్ష, తల్లికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ కర్నూలు నాల్గవ అదనపు జిల్లా జడ్జి జి.ప్రతిభదేవి బుధవారం తీర్పు చెప్పారు. కర్నూలు నగరంలోని చింతలమునినగర్ లో మొదటి ముద్దాయి నారాపురం శ్రావణ్ కుమార్ ఎ. శ్రావణ్‌కు వనపర్తి టౌన్ ఎన్‌టిఆర్ కాలనీ చెందిన కోత వెంకటేష్ కుమార్తె రుక్మిణితో 2023 మార్చి ఒకటిన వనపర్తిలో వివాహం అయింది. వివాహం అయినప్పటి నుండి భార్యపై అనుమానం పెంచుకున్న మొదటి ముద్దాయి భర్త ఎలాగైనా భార్యను హత్య చేయాలని నిర్ణయించుకొని హైదరాబాదు నుండి వనపర్తికి వెళ్లి తన భార్య రుక్మిణిని మామను అత్తను 2023 మార్చి 14న ఉదయం 11 గంటలకు కర్నూలుకు పిలుచుకొని వచ్చాడు. ఇంట్లోకి వచ్చిన తర్వాత అత్త మామను పై గదిలోకి వెళ్ళమని చెప్పి కింద గదిలో భార్య రుక్మిణిని పంపాడు. అదే గదిలో భర్త నారాపురం శ్రావణ్ కుమార్ తన తండ్రి నారాపురం వరప్రసాదులు కలిసి భార్య రుక్మిణిని విచక్షణారహితంగా కత్తులతో పొడిచి చంపారు. పై గదిలో ఉన్న అత్తమామల దగ్గరకు వెళ్లి అత్త కోత రమాదేవి పై కత్తులతో దాడిచేసి పొడిచి చంపారు. మామ వెంకటేష్ పై కూడా కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో తల్లి, కూతురు అక్కడికక్కడే మరణించగా ఫిర్యాదుదారుడైన కోత.వెంకటేష్ తీవ్ర గాయాలతో కర్నూలు జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. కోత.వెంకటేష్ ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు మొదటి ముద్దాయి నారాపురం శ్రావణ్ కుమార్ అలియాస్ శ్రావణ్, రెండవ ముద్దాయి నారాపురం వరప్రసాద్, మూడవ ముద్దాయి నారాపురం కృష్ణవేణి పై హత్య నేరం కింద కేసు నమోదు చేసి కోర్టులో చార్జి సీటు దాఖలు చేశారు. కోర్టు వారు 20 మంది సాక్షులను విచారించిన అనంతరం విచారణలో ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో మొదటి ముద్దాయి శ్రావణ్ కుమార్‌కు, రెండవ ముద్దాయి నారాపురం ప్రసాద్‌కు ఉరిశిక్ష విదించారు. అలాగే ఈ జంట హత్యలకు సహకరించిన మూడవ ముద్దాయి కృష్ణవేణి కి యావజీవ కారాగార శిక్ష విధిస్తూ నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ప్రతిభ దేవి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున వై.ప్రకాష్ రెడ్డి వాదించారు.

పత్రిక కార్యాలయంపై దాడి హేయమైన చర్య : ఆవాజ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈ మధ్యకాలంలో పత్రికల కార్యాలయాలపై ,జర్నలిస్టులపై రోజు రోజుకు భౌతికంగా దాడులు విపరీతంగా పెరిగిపోయాయని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆవాజ్ నగర అధ్యక్షులు పి ఇక్బాల్ హుస్సేన్ ,ఆవాజ్ నగర కమిటీ కార్యదర్శి షేక్ మొహమ్మద్ షరీఫ్ లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సిద్ధం సభకు వెళ్లి కవరేజ్ చేస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై అనంతపురం జిల్లా, రాప్తాడులో వైసిపి గుండాలు దాడులు చేసి , వీపు విమానం మోత మోగించారని ,ఇప్పటివరకు వైసిపి గుండాలను ప్రభుత్వ అధికారులు, పోలీసులు ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల, మంగళవారం ఈనాడు పత్రిక కార్యాలయం పై దాడి చేశారన్నారు. ప్రజా సమస్యలను లేవనెత్తి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు ,పత్రికల్లో పని చేస్తారన్నారు. ఇంకిత జ్ఞానం లేని వైసిపి ప్రభుత్వ గుండాలు ఏరకంగా దాడిని చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే ఇటువంటి దాడులు పురాణావృతం కాకుండా పోలీస్ అధికారులు ,ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, దోషుల పైన కఠినమైన, చట్టపరమైన ,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





బెడ్ షీట్లు, ఫ్యాన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

ఆస్పత్రి అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రికి బుట్టా ఫౌండేషన్ ద్వారా ఫ్యాన్లు, బెడ్ షీట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆస్పత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వాస్పత్రి వైద్యులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఆస్పత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలోనే ఎమ్మిగనూరు వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం వంద పడకల ఆస్పత్రి నిర్మాణం ముగింపు దశకు వచ్చిందన్నారు. పేదలకు సేవ చేస్తున్న బుట్టా ఫౌండషన్‌కు అభినందనలు తెలిపారు. బుట్టా నీలకంఠప్ప పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న విద్యార్థులు

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రతిభ హైస్కూల్‌లో తెలుగు తల్లి, తెలుగు కవులైన గిడుగు రామ్మూర్తి, ప్రకాశం పంతులు, వారి చిత్రపటాలకు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడారు. తెలుగు భాష గొప్పతనం గురించి, దేశభాషలందు తెలుగు లెస్స అని విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన మాటలను గుర్తు చేశారు. పిల్లలకు తల్లిదండ్రులతో, వారి బంధువులతో తెలుగులోనే వరుసలను పిలిస్తే తీయదనమే వేరు అని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. తెలుగు భాష గొప్పదనం, తెలుగు భాష తీయదనం, గేయాన్ని ఆరో తరగతి విద్యార్థులు చాలా చక్కగా ఆలపించారు. తెలుగు ఉపాధ్యాయులు శిరీషను విద్యార్థులు శాలువా, పూలమాల వేసి సన్మానం చేశారు. ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, జయలక్ష్మి, శిరీష, ముంతాజ్, రాజు, భీమేష్, విరుపాక్షి, సునీల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సెలవు దినాలుగా పరిగణించాలి

- సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె కాలాన్ని సాధారణ సెలవు దినాలుగా పరిగణించాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి తిమ్మగురుడు, ఐఎఫ్‌టియు డివిజన్ కార్యదర్శి కె.ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి గురువారం హాఫ్ డే సెలవు రద్దు చేస్తామని పేర్కొనడం సమంజసం కాదని, చర్చల సందర్భంగా సాధారణ సెలవు ప్రకటిస్తామని హామీఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జిఒ ద్వారా సెలవులుగా ప్రకటించాలని కోరారు. మున్సిపల్ కార్మికులు మునీంద్ర, శివకృష్ణ, హరీష్, లక్ష్మన్న, రంగస్వామి, కృష్ణ, ప్రసాద్, ఖాజా, సాల్మన్, పల్లవి రాజు, వీరేష్ పాల్గొన్నారు.

రైతుగా చూడడమే లక్ష్యం : వైసిపి

ప్రజాశక్తి - నందవరం



భూ పంపిణీ పట్టాలు అందజేస్తున్న లక్ష్మికాంత్ రెడ్డి

భూమి లేని వారికి భూమిని అందించి, రైతుగా చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కెఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం కనకవీడు గ్రామ సచివాలయంలో కనకవీడు పేట గ్రామాలకు చెందిన అర్హులైన వారికి భూ పంపిణీ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కనకవీడు గ్రామానికి 28 పట్టాలు, పేట గ్రామానికి 7 పట్టాల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వారి పొలాలను పట్టి వారికి కూడా భూ పంపిణీ చేపడతామని చెప్పారు. వైస్ ఎంపిపి నడిపి షేక్ సాహెబ్, వైసిపి నాయకులు హరిశ్చంద్ర, వెంకటరాముడు, డీలర్ తిమ్మప్ప, పేట నాయకులు ఉదయ్ గౌడ్, గ్రామ సచివాలయ సర్వేయర్ రామాంజనేయులు, విఆర్ఒ రవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ భారత్, పంచాయతీ సెక్రటరీ సోమశేఖర్ పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలుకు మేనిఫెస్టోలో చేర్చండి

- టిడిపి నాయకులకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 2004 సంవత్సరంలో కంటే ముందు అమలులో ఉన్న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు టిడిపి మేనిఫెస్టోలో పొందుపరిచి అధికారంలోకి రాగానే కచ్చితంగా అమలు చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. బుధవారం యుటిఎఫ్ నాయకులు టిడిపి నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జీవిత, జిల్లా ఆడిట్ కమిటీ అడ్వయిజర్ శ్రీనివాసులు, సుధాకర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఓంకార్, బసవరాజు, బసప్ప, మంగరాజు, బాలాజీ రావు, సంధ్య, జ్యోతి మాట్లాడారు. ఒపిఎస్‌ను అమలు చేసే విధంగా మేనిఫెస్టోలో పొందుపరిచే విధంగా రాష్ట్ర అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రస్తుతం అమలులో ఉన్న సిపిఎస్ విధానం వల్ల విశ్రాంత ఉద్యోగులకు జీవిత భద్రత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రైతు జిల్లా కార్యదర్శి వెంకటపతిరాజు, కాశీవిశ్వనాథ్, రాజానంద్, రాజాబాబు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను జిల్లా, రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్తామని హామీఇచ్చారు.



వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

టిడిపి జెండా ఎగరాలంటే

సుజాతమ్మతోనే సాధ్యం : టిడిపి

ప్రజాశక్తి - చిప్పగిరి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరాలంటే తప్పనిసరిగా కోట్ల సుజాతమ్మకు టికెట్ కేటాయించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును టిడిపి మండల నాయకులు కోరారు. బుధవారం చిప్పగిరిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గుమ్మనూరు అంపయ్య, కుందనగుర్తి సర్పంచి పురుషోత్తం, బంటనహాల్ సర్పంచి సుశీలమ్మ, సురేష్, హరినాథ్, రాఘవేంద్ర రెడ్డి, చంద్రారెడ్డి మాట్లాడారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఏ గ్రామంలో చూసినా టిడిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశారని, వారికి మనోధైర్యం కల్పిస్తూ భవిష్యత్తు మనదేనని, అండగా ఉంటానని కోట్ల సుజాతమ్మ భరోసా ఇచ్చారని తెలిపారు. స్థానికసంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు సృష్టించినా టిడిపి నాయకులకు అండగా నిలబడ్డారని చెప్పారు. 'మీరు పార్టీ తరఫున పోటీ చేయండి. మీ వెనకాల నేను ఉంటాన'ని ధైర్యం చెబుతూ అండగా నిలిచారని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు ముడి పెట్టకుండా అధిష్టానం ఆలోచించి నాయకులు, కార్యకర్తలను అయోమయానికి గురి చేయకుండా త్వరగా కోట్ల సుజాతమ్మకు టికెట్ కేటాయించాలని కోరారు. ఆలూరు నియోజకవర్గంలో తిరుగులేని వ్యక్తిగా మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. అధిష్టానానికి ఆలూరు నియోజకవర్గం కానుకగా ఇస్తామని చెప్పారు. బాల మురళీ, మోహన్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

జగన్‌ను మరోసారి గెలిపించుకుందాం

- వైసిపి ఇన్‌ఛార్జీ విరుపాక్షి

ప్రజాశక్తి - దేవనకొండ

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించుకుందామని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ విరుపాక్షి తెలిపారు. బుధవారం మండలంలోని దేవనకొండ, వరిముక్కల, కరిడికొండ, తిప్పతలమరి, బైరవానికుంట గ్రామాల్లో పర్యటించారు. ముందుగా దేవనకొండ గ్రామంలోని శ్రీలక్ష్మీరంగా కల్యాణ మండపం లో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వరిముక్కల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో టిడిపికి చెందిన 20 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు. వైసిపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపిపి భర్త లుముంబా, జెఎసి కన్వీనర్ రాజారెడ్డి, వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, అలారుదిన్నె సర్పంచి మల్లయ్య, దేవనకొండ ఎంపిటిసి సభ్యులు తపాల శ్రీనివాస నాయుడు, జనార్ధన్ నాయుడు, చిన్నారెడ్డి పాల్గొన్నారు.



విరుపాక్షి సమక్షంలో వైసిపిలో చేరుతున్న నాయకులు

వాలంటీర్ల సేవకు గుర్తింపు : ఎంపిపి

ప్రజాశక్తి - కౌతాళం

గ్రామాల్లో వాలంటీర్లు సేవాభావంతో పని చేస్తున్నారని, వారికి గుర్తింపుగా ప్రభుత్వం సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను అందజేస్తోందని వైసిపి నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి అమ్రేష్, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సీనియర్ నాయకులు దాట్ల కృష్ణంరాజు, వీర సేనా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సర్పంచి పాల్ దినకరన్ మాట్లాడారు. ప్రజలకు సేవలందించే అవకాశం యువతకు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రజల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరు తెలియజేయాలన్నారు. ఎంపిడిఒ రఘునాథ్ గుప్తా, వెంకటరామ్ రెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, హాల్వి చెన్నప్ప పాల్గొన్నారు.



వాలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు

చందాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహణ

- జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లప్ప

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రభుత్వం నిర్వహించకుండా చందాలతో నిర్వహిస్తున్నారని, సిగ్గుచేటని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లప్ప ఎద్దేవా చేశారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదోని పర్యటనలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నాడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలతో పట్టణంలో రోడ్ల విస్తరణ చేపడతారని, ఆదోనికి బైపాస్ రోడ్డు వస్తుందని, డిగ్రీ కళాశాల వస్తుందని, ఈద్గా నిర్మిస్తారని పట్టణ ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూశారని తెలిపారు. నేడు ఒక్క హామీ కూడా నెరవేరకపోవడంతో నిరాశే మిగిలిందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్ ల్యాబ్‌ను మార్కెట్ యార్డు దళాలి కమీషన్ నాయకులు, మర్చంట్ అసోసియేషన్ నాయకులు ఇచ్చిన ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారని, ప్రభుత్వ మాత్రం ఎలాంటి సహాయమూ చేయలేదని విమర్శించారు. సింహం సింగిల్‌గా వస్తుందని ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జగన్‌ను చెబుతున్నారని, ప్రజల రక్తం పీల్చడానికి జంతువులు వస్తున్నాయని, వాటిని అడ్డుకోవడానికి జనసేన, టిడిపిలో సమూహంగా వస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రెచ్చగొట్టడం వల్లే మీడియా ప్రజలపై దాడులు జరుగుతున్నాయని, ఇంకా ఎన్నికల్లో అరాచకం చేయడానికి వైసిపి నాయకులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వారిని ఎదుర్కోవడానికి ప్రజలు సైతం సిద్ధంగా ఉండాలన్నారు. తాను టికెట్ కోసమే ప్రెస్ మీట్‌లో మాట్లాడతానని ఎమ్మెల్యే ఆరోపించడం హాస్యాస్పదమని తెలిపారు. తనకు టికెట్ వచ్చినా ఒకటే అని, రాకపోయినా ఒకటే అని, ముందు మీ టికెట్లు వస్తాయో లేదో చూసుకోవాలని హితవు పలికారు. ఆదోనిలో 10 వేల జగనన్న ఇళ్లలో ఎన్ని పూర్తి చేశారో, ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. అభివృద్ధి చేసినట్లు చెప్పుకొని ఆవిష్కరించడం కాదని, ప్రజలకు వాటి ఫలాలు అందినప్పుడే నిజమైన ఆవిష్కరణం అవుతుందని తెలిపారు. స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు ఎందుకు గెలిచామని అనుకుంటున్నారని, వారు గెలిచినా ఓడినట్లేనని చెప్పారు. ఓడిన వారే సంతోషంగా ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసైనికులు కష్టపడి పని చేసి రాష్ట్రంలో టిడిపి, జనసేన జెండా ఎగరవేస్తామని, ఆదోనిలో కూడా జెండా ఎగురవేస్తామని చెప్పారు. నాయకులు చిరుత రాజశేఖర్, తాహెర్ వలీ, జయరాం, పులిరాజు, బాలకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లప్ప



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్

పని ఒత్తిడితో ఆర్‌టిసి డ్రైవర్‌కు అస్వస్థత

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఆర్‌టిసి డిపోలో పని భారం పెరిగిందని, సమస్యలు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని డ్రైవర్లు వాపోయారు. అస్వస్థకు గురై ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్ దౌలాను బుధవారం పలువురు పరామర్శించారు. ఈ సందర్భంగా డ్రైవర్ దౌలా మాట్లాడారు. ఆరోగ్యం బాగాలేదని ఈనెల 28, 29న సెలవు కావాలని అడిగినా పట్టించుకోలేదని తెలిపారు. ఎలాగైనా సెలవు కావాలని అడిగినందుకు తనపై రిపోర్టు చేస్తామని ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు హెచ్చరించడంతో ఆందోళనకు గురయ్యానని చెప్పారు. సమస్యను డిపో మేనేజర్ రఫీక్ అహ్మద్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆయన కూడా ఒకరోజు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారన్నారు. ఈ సందర్భం లోనే తాను అస్వస్థకు గురై పడిపోయానని తెలిపారు. కనీసం తమ సమస్యలు వినేవారు కూడా లేరని, తమకూ విశ్రాంతి కావాలని, కుటుంబంతో గడపాలని ఉంటుందని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని డిపో మేనేజర్ రఫీక్ అహ్మద్ దృష్టికి తీసుకెళ్లగా మహాశివరాత్రి కారణంగా బస్సులు తిప్పాల్సి ఉంటుందని, ఆ నేపథ్యంలో సెలవు ఇవ్వడం కుదరదని చెప్పామని అన్నారు. మాట్లాడుతుండగానే బీపీ పెరిగి కింద పడిపోయాడని, హుటాహుటిన ఆర్‌టిసి బస్సులో చికిత్స కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించామని తెలిపారు.

భార్యను కడతేర్చిన భర్త

ప్రజాశక్తి - పెద్దకడబూరు



వ్యసనాలకు బానిసై కట్టుకున్న వాడే కాలయముడై భార్యను కడతేర్చిన సంఘటన బుధవారం మండలంలోని గంగులపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల వివరాల మేరకు... మండలంలోని గంగులపాడు గ్రామానికి చెందిన కురువ నాగేష్‌కు, కోసిగి మండలం సజ్జలగూడేనికి చెందిన జయలక్ష్మి (35)తో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కొన్ని నెలల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు పనికి వెళ్లారు. పని ప్రదేశంలో నాగేష్‌పై గోడ కూలడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదని గ్రామస్తులు తెలిపారు. కొన్ని రోజుల నుంచి భార్యతో తరచూ గొడవ పడేవాడు. బుధవారం కూడా గొడవపడి విచక్షణ కోల్పోయి భార్యను గొడ్డలితో నరికి చంపేశాడు. పెద్దకడబూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రోధిస్తున్న చిన్నారులు, కుటుంబ సభ్యులు

కమనీయం కౌలుట్ల రంగని కల్యాణం

ప్రజాశక్తి - దేవనకొండ



మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మి కౌలుట్ల చెన్నకేశవ స్వామి వారి కల్యాణం బుధవారం కమనీయంగా జరిగింది. అశేష భక్త జన సమూహంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కనులపండువగా ఆలయ ఛైర్మన్ హనుమంత రెడ్డి, దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవనకొండ సిఐ శ్రీనివాసులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ఛైర్మన్ హనుమంత రెడ్డి, చంద్రకళ దంపతులు, వైసిపి మండల నాయకులు తువ్వదొడ్డి ప్రేమనాథ రెడ్డి దంపతులు కల్యాణం జరిపించారు.

హంద్రీనీవా కాలువలో పడి పూజారి మృతి


ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని గుండ్లకొండ గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువలో స్నానానికి వెళ్లి పూజారి మృతి చెందారు. కర్నూలు నగరానికి చెందిన యశ్వంత్ (30) అనే పూజారి బుధవారం గుండ్లకొండ గ్రామంలో సీతారాముల, ఆంజనేయ, శివాలయ, వీరభద్ర, సుంకులా పరమేశ్వరి విగ్రహాల ప్రతిష్టాపనకు వచ్చారు. స్నానం చేయడానికి కాలువ దగ్గరికి వెళ్లి కాలువ లోపలికి వెళ్లడంతో ఈత రాక మృతి చెందారు. అక్కడే ఉన్న కొంతమంది చూసి మృతదేహాన్ని బయటకు తీశారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

- తెలుగు రైతు కర్నూలు అధ్యక్షులు ఆదిశేషారెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగు రైతు కర్నూలు పార్లమెంటరీ అధ్యక్షులు పెద్దహరివాణం ఆదిశేషారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండవగల్ అయ్యన్న కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. వైసిపి పాలనలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని ఆందోళన వ్యక్తం చేశారు. హత్యాయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'ఈనాడు'పై దాడి చేసిన వారిని శిక్షించాలి

- జర్నలిస్టు సంఘాల నాయకులు

ప్రజాశక్తి- దేవనకొండ

కర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టులు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు చిన్న రామాంజనేయులు, ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బాబురావు, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, వామపక్ష నాయకులు వీరశేఖర్, నరసరావు మాట్లాడారు. పాత్రికేయులపై, కార్యాలయాలపై దాడి చేసే వారిపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టికి వినతిపత్రం అందించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు మలకన్న, బడి గింజల రంగన్న, బండ్లయ్య, మస్తాన్, వెంకటేశ్వర్లు, పాత్రికేయులు దస్తగిరి, నాగరాజ్, వెంకటేష్, ఖాసీం, బాబు, నాయుడు, శ్రీకాంత్ పాల్గొన్నారు. **మంత్రాలయంలో** జర్నలిస్టు సంఘాలు, టిడిపి, వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, సిపిఎం నాయకులు జయరాజు, సిపిఐ భాస్కర్ యాదవ్, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ ముత్తు, ఎఐఎస్ఎఫ్ నాయకులు థామస్, కెవిపిఎస్ మండల కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు. రాఘవేంద్ర సర్కిల్ వద్ద నిరసన చేపట్టి, అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపి, తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ తహశీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు బూదూరు మల్లికార్జున, అశోక్ రెడ్డి, మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, ఎపియుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శి చాంద్ బాషా, తాలూకా అధ్యక్షులు జయరాజు, కార్యదర్శి హుస్సేని, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయణ చారి, కోశాధికారి షాబువలి, మాధవ్, గోవిందు, మండల గౌరవాధ్యక్షులు రానోజీ, మండల అధ్యక్షులు భీమరాయ, కార్యదర్శి వెంకట రాజు, కోశాధికారి రఫీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామస్వామి, నాగరాజు, బాబురావు, టిడిపి నాయకులు వట్టెప్ప నరసింహులు, ఏబు, జైభీమ్ నాయకులు హనుమన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలో జర్నలిస్టులతో పాటు టిడిపి, జనసేన, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వెల్లువెత్తింది. ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో జర్నలిస్టులు, ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అరగంట పాటు నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టు సంఘాల నాయకులు దండు ఖాజా, కరుణాకర్, అక్బర్ వలీ, గౌస్ మోదిన్, అహ్మద్ హుస్సేన్, రంగస్వామి, మదన కామరాజు, షఫీ, ఈశ్వర్, హనీఫ్, మద్దిలేటి, రుద్ర, నరేష్, బొగ్గు శేఖర్, టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, రంగస్వామి నాయుడు, కులుమాల రాముడు, జనసేన బాష, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని భీమాస్ సర్కిల్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. అక్కడ ధర్నా నిర్వహించి, కార్యాలయ సూపరింటెండెంట్ శేషయ్యకు వినతి పత్రం ఇచ్చారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు బసవ రాజు, మునెప్ప మాట్లాడారు. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై కాటసాని అనుచరులు దాడి చేయడం తగదని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఫెడరేషన్ కోశాధికారి సుధాకర్, ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్, చంద్ర, పురుషోత్తం, రమేష్ రెడ్డి, సుధాకర్, భరత్ కుమార్ రెడ్డి, మురళీ, చంద్ర, శ్రీనివాసులు, ఈనాడు విలేకరులు పురుషోత్తం, యువరాజ్, ఈటీవీ రిపోర్టర్ రవి ఉన్నారు. **హాలహర్వి** బస్టాండ్ ఆవరణలో రాస్తారోకో చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందించారు. జర్నలిస్టులు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులు ఎన్.ప్రసాద్, టిడిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, సిపిఎం నాయకులు కృష్ణ, టిడిపి నాయకులు శ్రీధర్, మారుతి, ఉమాకాంత్ స్వామి పాల్గొన్నారు. **హోళగుంద** తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. తహశీల్దార్ ప్రసాద్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. మండల జర్నలిస్టు నాయకులు నాగరాజు, అమీర్ సాబ్, మహేష్ గౌడ్, సంజయ్, మంజునాథ్, ముస్తార్, విరుపాక్షి, ఈ.నాగరాజు పాల్గొన్నారు. **ఆదోని**లో టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడారు. నిజాలు జీర్ణించుకోలేక పత్రికలపై దాడులు చేయడం అధికార పార్టీ నీచబుద్ధికి నిదర్శనమన్నారు. దాడికి పాల్పడిన నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మంత్రాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, జర్నలిస్టులు



ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



దేవనకొండ తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు



గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఇవిఎంపై బిఎల్‌ఒలకు అవగాహన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కలెక్టర్, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆదేశాల మేరకు ఇవిఎం యంత్రాల పనితీరుపై బిఎల్‌ఒలకు, సెక్టోరల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. బుధవారం ఆదోని రెవెన్యూ అసోసియేషన్ భవనంలో బిఎల్‌ఒలకు, సెక్టోరల్ ఆఫీసర్లకు ఇవిఎం యంత్రాల పనితీరుపై తహశీల్దార్ హసీనా సుల్తానా, డిఎల్‌పిఒ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలకుగాను విడతలవారీగా 98వ పోలింగ్ కేంద్రం నుంచి 157వ పోలింగ్ కేంద్రంలో ఉన్న బిఎల్‌ఒలకు, సెక్టోరల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇవిఎం యంత్రాలపై, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్‌ల పని తీరుపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్లు రాజనాయక్, గోపినాథ్, రోడ్లు, భవనాల శాఖ డిప్యూటీ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిటీ టౌన్ ప్లానర్ శ్రీనివాసులు, ఎన్నికల సీనియర్ సహాయకులు ఖాసీం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి - దేవనకొండ



మండలంలోని బేతపల్లి గ్రామంలో బుధవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వివరాల మేరకు... గ్రామానికి చెందిన రైతు బోయ జడల సూరి (30) మూడెకరాల పొలాన్ని సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. కొన్ని నెలల క్రితమే పొలంలో కొత్తగా బోరు వేయించారు. బోరు సమీపంలో విద్యుత్ తీగలకు మంటలు వ్యాపించడంతో కేబుల్ వైరు కాలిపోతుందని, ఆ వైరును పక్కకు నెట్టడానికి ప్రయత్నించారు. విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE XIV ADLL. DISTRICT JUDGE CUM FAMILY COURT VIJAYAWADA
FCOP. No. 1203/2023

Moogi Sravani @ Gada Sravani ...Petitioner

And

Moogi Nageswara reddy ....Respondent

NOTICE THROUGH PUBLICATION

To,
Moogi Nageswara Reddy, S/o Late Balasankar Reddy, Resident of Dr. No. 2-150B, Konidedu village, pranyam mandal, Kurnool, Andhra Pradesh.

Whereas, the above named petitioner who is your wife has instituted the above noted suit against you U/s 13 (1) (ia) (ib) OF HINDU MARRIAGE ACT for decree of divorce. But inspite sending notice by register post as well as by nazarat you have fail to appear before the court to answer the claim of the petitioner. You are hereby directed to appear before the court on 28-03-2024 at 10.30 A.M in person and submit your objections if any failing which you will be set ex-parte.

Moogi Sravani @ Gada Sravani
Petitioner

In the Court of Senior Civil Judge & JMFC At : Hungund

Between:
1) Neelappa S/o Mallappa Kumbar alias Belagal Age: 75 years Occ: Agriculture R/o Ilkal T'q: ilkal Dist: Bagalkot Karnataka State. ... Appellant

-V/S-

1) Smt. Iravva W/o Giriyappa Kumbar alias Belagal Age: 70 years Occ: House hold R/o Gudur Sc Tq: ilkal Dist: Bagalkot Karnataka State and others ....Respondents

Service of summons to Respondent No. 14 as per U/o 5 Rule 20(1-A) of CPC

The appellant preferred the above said appeal against judgment and decree in O.S. No. 304/2010 on the file of 1st additional Civil Judge & JMFC Hungund against Respondent No. 14 and other Respondents.

Hon'ble Court passed the order against Respondent No.14 to appear in person or through your advocate on 01-04-2024 at 11-00 am in the Court to file your objection to this R.A. Failing to appear in this case Court will pass exparte order against you and proceed with the case.

Address of the Respondent No.14

Smt. Mahadevi W/o Iranna Kumbar, W/o Sangappa Age: 42 Occ: Household, R/o Manekurti Tq: Adoni Dist: Kurnool State: Andra Pradesh

As per order of the Court

Place: Hungund
Date 03-02-2024

Shristedar
Senior Civil Judge & JMFC Court Hungund.

C.G.Shivabal
Advocate for appelant





నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో చేపట్టి నిరసన తెలుపుతున్న ఎపిడబ్ల్యుజెఎఫ్, సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు

రసవత్తరం నంద్యాల రాజకీయం

అధికార, ప్రతిపక్షపార్టీల్లో అసమ్మతి రాగం

- శిల్పాకు గోకుల్, ఫరూక్‌కు భూమా అసమ్మతి సెగ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లాలో అప్పుడే ఎన్నికల హడావుడి మొదలయింది. నంద్యాల అభ్యర్థులను ఏ పార్టీ ఇప్పటి వరకు ప్రకటించక పోయినా అధికార, ప్రతిపక్షపార్టీలకు అభ్యర్థులు ఖరారయినట్లే భావిస్తున్నారు. టిడిపి ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్, సిట్టింగు ఎమ్మెల్యే శిల్పాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఒకరిపై మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా రెండు పార్టీలలో అసమ్మతి రాగం వెంటాడుతుంది. టిడిపికి మొదటి నుంచే అసమ్మతి ఉంది. వైసిపికి ఇప్పుడిప్పుడే బయటపడింది. వీటిని ఎలా సర్దుకుంటారో చూద్దాం...

టిడిపి అధిష్టానం నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని కాదని ఎన్ఎండి ఫరూక్‌కు ఇన్‌చార్జీ బాధ్యతలను అప్పగించింది. అప్పటి నుండి టిడిపి తరపున సీనియర్ నాయకుడు ఫరూక్ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తారని, ఆయనకే నంద్యాల సీటు ఖాయమని రాష్ట్ర నాయకత్వం కూడా ఇప్పటికే చెప్పినట్లు బావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రచారం విస్తృతం చేశారు. చాయ్ పే పేరుతో ఫరూక్ తనయుడు ఎన్ఎండి ఫిరోజ్ రోజుకు ఒక వార్డులో తిరుగుతూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫరూక్ తన చతురతతో పాత వారిని పిలిపించుకొని తనను గెలిపించాలని అంతర్గతంగా ప్రచారం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని నియోజకవర్గ బాధ్యతలు తప్పించినప్పటి నుండి ఆయన అనుచరులు గుర్రుగా ఉండటంతోపాటు కార్యక్రమాల్లో అంటీఅంటనట్లుగా ఉంటున్నారు. ఎలాగైనా ఈ ఎన్నికల్లో టిడిపి తరుపున గెలిచి నంద్యాల అసెంబ్లీని చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఫరూక్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. బలమైన మైనార్టీ నాయకుడిగా తనకు ముద్ర ఉందని, అదే విధంగా కాపు, ఆర్యవైశ్య సామాజిక తరగతులతో పాటు ఇతర కులాల్లో కూడా తనకున్న సత్సంబంధాలు కలిసి వచ్చే అంశాలుగా ఫరూక్ ప్రచారం చేసుకుంటున్నారు.

సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి మరోసారి నంద్యాల నుండి బరిలో ఉండబోతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఎమ్మెల్యే టికెట్ శిల్పా రవికేనని అధిష్టానం నుండి ప్రకటన రావిల్సి ఉంది. టిడిపిలో ఫరూక్‌కు సీటు ఖాయమని ప్రచారం జరుగుతుండటంతో వైసిపి టికెట్ కూడా నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మైనార్టీలకే ఇవ్వాలని సిఎం జగన్ మోహన్ రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. అయితే వైసిపి నుండి ఫరూక్‌కు గట్టి పోటీనిచ్చే నాయకుడు మైనార్టీల్లో లేరని, తప్పకుండా శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డికే సీటు వస్తుందనే నమ్మకంతో శిల్పా అభిమానులు, వైసిపి శ్రేణులు ధీమాతో ఉన్నారు. ఎమ్మెల్యే కూడా నంద్యాలలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ మరోసారి శిల్పా కుటుంబాన్ని ఆశీర్వాదించాలని బాహటంగానే ప్రచారం చేస్తున్నారు. ఆయనకు కార్యకర్తలు , వివిధ ప్రజాసంఘాలు శిల్పాకే అనుకూలంగా ఉందనే చర్చనడుస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైఎస్.జగన్ క్రేజీ వైసిపికి సహకరిస్తుందను కుంటున్నారు. దానికి తోడు టిడిపి, జనసేన, బిజెపి పొత్తు ఖరరాయితే మైనార్టీ, క్రిష్టియన్ ఓటరు వైసిపికి తోడ్పాటు నివ్వచ్చనే చర్చ నడుస్తోంది.



నంద్యాల అసెంబ్లీ చిత్రం

అయితే శిల్పాకు సొంత పార్టీ నుండే అసమ్మతి సెగ మొదలయింది. నంద్యాల మండలం జడ్‌పిటిసి భీమవరం గోకుల్‌కృష్ణా రెడ్డి శిల్పా కుటుంబంపైన బహిరంగగానే విమర్శలు చేస్తున్నారు. స్థానికత, స్థానికేతరను గోకుల్ తెరపైకి తెస్తున్నారు. నేరుగానే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారు. ఆత్మగౌరవం పేరుతో చేపట్టిన యాత్రకు పోలీసుల అనుమతి లేదని గోకుల్‌ను హౌస్ అరెస్టు చేయడంతో శిల్పా, గోకుల్ మధ్య దూరం మరింత పెరిగిందనుకుంటున్నారు. తాను కూడా ఎమ్మెల్యే రేసులో ఉన్నానని చెప్పకనే గోకుల్ చెప్పుకుంటున్నారు. టిడిపిది దీర్ఘకాల అసమ్మతి, వైసిపికి అంత ఉండకపోవచ్చను కుంటున్నారు. ఏదేమైనా నంద్యాల రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ఎన్ఎండి ఫరూక్, శిల్పా రవి ఇరువురికి అసమ్మతిల నుండి తలనొప్పి తప్పేలా లేదని పరిశీలకులకులు భావిస్తున్నారు. ఇరుపార్టీలు అసమ్మతినెలా అధిగమిస్తారో వేచిచూడాలి.

కలంపై దాడి సిగ్గుచేటు

- ఆంధ్రజ్యోతి విలేకరిపై, ఈనాడు కార్యాలయంపై దాడి దారుణం

- ఎపిడబ్ల్యుజెఎఫ్, సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ప్రజాశక్తి - విలేకరులు

కర్నూలు జిల్లా కేంద్రంలోని ఈనాడు కార్యాలయంపై దాడి, పత్తికొండ నియోజకవర్గం మద్దికెర ఆంధ్రజ్యోతి విలేకరి వీరశేఖర్‌పై దాడికి జరిగిన యత్నంపై ఎపిడబ్ల్యుజెఫ్, సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, సమాజ్ వాది పార్టీలతోపాటు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, సిఐటియు, ఎఐటియుసి తదితర సంఘాల నాయకులు మండి పడ్డారు. కలంపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దాడిని నిరసిస్తూ బుధారం జిల్లా వ్యాప్తంగా ఎపిడబ్ల్యుజెఫ్, సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయా పోలీస్ స్టేషన్లలో, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

నంద్యాల రూరల్ : ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎపిడబ్ల్యుజెఎఫ్, సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేశారు. ట్రాఫిక్ స్థంభించిపోయి ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతి తులసి రెడ్డిలు మాట్లాడారు. గత రెండు రోజులు నుండి జర్నలిస్టులపైన దాడులు జరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు కార్యాలయంపై, ఆంధ్రజ్యోతి విలేకర్లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఏవైనా అవాస్తవాలు రాసింటే వాటిని ఖండించడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రోద్భలంతోనే జర్నలిస్టులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. సాక్షిలో తమపై కథనాలు రాసినప్పుడు తాము ఆ పత్రిక విలేకర్లపై దాడి చేయలేదని, విలేకర్ల సమావేశంలో ఖండించామన్నారు.. అలాగే రాంభూపాల్ రెడ్డి ఖండించాల్సి ఉండేదని, అనుచరులతో దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస, నియంతృత్వ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగు మాఫియా వంటి అక్రమాలను విలేకర్లు బయటకు తీస్తుండడంతో దాడులు చేస్తున్నారన్నారు. వాస్తవాలు రాసే విలేకర్లపై, పత్రికలపై వైసిపి మూకల దాడి దారుణమన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి పాలనను జగన్ సాగించాలని చూస్తున్నారని,జగన్ రెడ్డి ఇలాంటి దాడులను ప్రోత్సహించడం పతనానికి దారి తీస్తుందన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ **మిగతా 6వ పేజీలో...**

చెట్టును ఢీకొన్న కారు - ముగ్గురు మృతి

- ఎస్ఐ, ఆయన అల్లుడు, డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి -ప్యాపిలి

మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నా సాగర్ వద్ద జాతీయ రహదారిపె జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా ప్యాపిలి ఎస్ఐ, ఆయన అల్లుడు, డ్రైవర్ మృతి చెందారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నా సాగర్ వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి కారు చెట్టును డీకొంది. ప్యాపిలి మండలం రాచెర్లలో పని చేస్తున్న ఎస్ఐ వెంకట రమణ(57) ఆయన అల్లుడు పవన్ సాయి (25), డ్రైవర్ చంద్ర(23) అక్కడికక్కడే మృతి చెందారు. కూతురు అనూషకు తీవ్ర గాయాలయ్యాయి. అనూషకు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం....అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన వెంకట రమణ ప్యాపిలి మండలం రాచర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్ఐ తన కుమార్తె అనూషకు మచిలీపట్నంకు చెందిన పవన్ సాయితో ఈ నెల 15న వివాహం చేశారు. హైదరాబాద్‌లో ఇంటిని తీసుకుని మంగళవారం గృహ ప్రవేశం చేసేందుకు ఎస్ఐ, కుమార్తె, అల్లుడు కారులో వెళ్లారు. గృహ ప్రవేశం అనంతరం బుధవారం అనంతపురానికి తిరుగు ప్రయాణ మయ్యారు. హైదరాబాదు నుంచి అనంతపురం వస్తుండగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నా సాగర్ వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి కారు చెట్టును డీకొంది. ఎస్ఐతో సహా అల్లుడు పవన్ సాయి, డ్రైవర్ చంద్ర, అక్కడికక్కడే మతి చెందారు. కూతురు అనూషకు తీవ్ర గాయాలయ్యాయి. అనూషకు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.



చెట్టును ఢీకొన్న కారు



చిత్రంలో మృతి చెందిన ఎస్ఐ వెంకటరమణ (ఫైల్)

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- జడ్‌పి సమావేశంలో ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

- వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా-పారిశుధ్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, నందికొట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన ఐదేళ్లలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మొదటి సంవత్సరంలో రాష్ట్ర పునర్వ్యస్థీకరణకు సంబంధించిన సమస్యలు, రాజధాని, పారిశ్రామిక వాడలు, పోలవరం ప్రాజెక్ట్ పనులు, రాయలసీమ ప్రాంతానికి సంబంధించి వివిధ ప్రాజెక్టులు అన్నీ సగంలో వదిలివేయడం వాటిని సరిదిద్దే లోపు కరోనా లాంటి విపత్కర పరిస్థితులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వాలు ఏవి కూడా వారి పరిపాలన సమయంలో ఇటువంటి సమస్యలు ఎదురుకోలేదన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం మానిఫెస్టోను ఒక గ్రంథంగా భావించి ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మానిఫెస్టోలో చెప్పినట్లుగా 99 శాతం హామీలు అమలు చేసిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం మనదేనన్నారు. అయినప్పటికీ గతంలో కంటే మెరుగ్గా జిల్లా పరిషత్‌కు ఏడాదికి రూ.10 కోట్లకుపైగా నిధులు మంజూరు చేశామని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13 కోట్ల కు పైగా నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు. వీటికితోడు సీనరేజ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటా మని మంత్రి పేర్కొన్నారు. తాగునీటి అంశంపై సమీక్షలో భాగంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు తక్కువగా పడినందున ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. సమస్యలు రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, వసతి గృహాల్లో నీటి సమస్య రాకుండా వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభ్యులు లేవనెత్తిన తాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జడ్పిటిసి, ఎంపిపిలు తాగునీటి సమస్యను ప్రస్తావించిన నేపథ్యంలో గ్రామాల్లో బోర్లను అద్దెకు తీసుకోవడం, ఉన్న బోర్లను ఫ్లషింగ్, డీపెనింగ్ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వాటికి సాధ్యం కాకపోతే ట్రాన్స్‌పోర్టేషన్ అమలు చేయా లన్నారు. పెన్షన్లకు సంబంధించి కొంత మందికి మంజూరు కాలేదని జడ్పిటిసిలు మంత్రి దృష్టికి తీసుకురాగా, కొత్త పెన్షన్లు ప్రతి ఏడాది జూన్ నెల లోపు, డిసెంబర్ నెల లోపు మంజూరు అవుతా యన్నారు. అలా డిసెంబర్ నెలలోపు దరఖాస్తు చేసుకొని, అర్హత ఉండీ రాకపోయినట్లయితే, వారి వివరాలు ఇవ్వాలని, **మిగతా 6వ పేజీలో...**



జడ్‌పి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



మెమెంటో, ప్రశంసాపత్రం అందుకుంటున్న అబ్దుల్ అజీజ్

అబ్దుల్ అజీజ్ కృషి అభినందనీయం

ఎపి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - నంద్యాల

ఉర్దూ పాఠశాలల, ఉర్దూ విద్యార్థుల అభివృద్ధికి అబ్దుల్ అజీజ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎపి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సలహాదారు సి.ఫజ్లూర్ రహమాన్, జిల్లా అధ్యక్షురాలు షమీమ్ బాను, ప్రధాన కార్యదర్శి అంజద్ షరీఫ్‌లు కొనియాడారు. బుధవారం కర్నూలు డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. ఫజూల్ రహమాన్ ఆధ్వర్యంలో ఒక్క రోజు జాతీయ స్థాయి ఉర్దూ సెమినార్ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల యూనివర్సిటీల ఉర్దూ ప్రొఫెసర్లు పాల్గొన్న ఉర్దూ సెమినార్‌లో నంద్యాల మండలం అయ్యాలురు గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల హెచ్ఎం సి.అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. 'దక్షిణ భారత దేశంలో ప్రముఖ ఉర్దూ జర్నలిస్టు డాక్టర్ ముఖ్తార్ అహమద్ ఫర్దీన్ వారి ఉర్దూ సేవలు' అంశంపై వ్యాసం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సలహాదారు సి.ఫజ్లూర్ రహమాన్, జిల్లా అధ్యక్షురాలు షమీమ్ బాను, ప్రధాన కార్యదర్శి అంజద్ షరీఫ్ మాట్లాడుతూ అసోసియేషన్ తరుపున హర్షం వ్యక్తం చేశారు. సి.అబ్దుల్ అజీజ్ సమర్పించిన వ్యాసం ఉర్దూ యూనివర్సిటీ తరుపున ప్రచురణకు ఎంపికైన సందర్భంగా ఉర్దూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లు అబ్దుల్ అజీజ్‌కు ప్రశంస పత్రం అందజేసి, మెమొంటోతో సత్కరించారు.

టి.లింగందిన్నెకు చేరుకున్న ఉత్సవ పల్లకి

ప్రజాశక్తి - రుద్రవరం : మండల పరిధిలోని టీ.లింగందిన్నె గ్రామంలో భక్తులు ఉత్సవమూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలలో భాగంగా పల్లకి మోసే బోయిల గ్రామానికి చేరుకున్న ఉత్సవ మూర్తులకు భక్తులు అభిషేకాలతో విశేష పూజలు అందించారు. పార్వేట సందర్శనలో భాగంగా మొదటిరోజు ప్రహ్లాద వరద స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొలువుదీరిన పల్లకి గ్రామంలో ఆయా తెలుపులపై కొలువు తీరగా గ్రామ రెవెన్యూ అధికారి పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వీఆర్వో నాగ నరసింహుడు, గ్రామ సేవకులు, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివార్లకు కొబ్బరికాయ పూలమాలలు పూజా సామాగ్రి సమర్పించుకుని స్వామివారిని దర్శించుకోగా పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

అమృత్ శాశ్వత నీటి పథకం ప్రారంభం

- పాల్గొన్న మంత్రి బుగ్గన, ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 158 కోట్ల రూపాయలతో నిర్మించిన అమృత్ నీటి పథకాన్ని బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్ నుండి నీటిని ఫ్లోటింగ్ పాంటూన్ సిస్టం ద్వారా డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని పైపులైన్ల ద్వారా నంద్యాలకు చేర్చి ఫిల్టర్ బెడ్ల ద్వారా శుద్ధి చేసి తాగునీటిని సరఫరా చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా చేపడుతున్న శాశ్వత నీటి పథకమన్నారు. నంద్యాల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలకు శాశ్వత నీటి సమస్య పరిష్కారం కావడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ పథకం పేజ్-1ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో ఫేజ్-2 ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, తద్వారా గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా నంద్యాల వైఎస్ఆర్ నగర్, నందమూరినగర్, ఎస్ఆర్బీసీ కాలనీలకు నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ వర్షాలు లేని పరిస్థితుల్లో నీటిని వృధా చేయరాదని, ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఎపిఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి, పాంషావలి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, శిల్ప మహిళా సాహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు రామలింగారెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, వార్డు ఇన్చార్జిలు, మున్సిపల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



అమృత్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన, ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచా తదితరులు

ఎలక్ట్రికల్ టూ వీలర్స్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ సమీపంలో EZYGO ఎలక్ట్రికల్ టూ వీలర్ షోరూంను వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, EZYGO మేనేజింగ్ డైరెక్టర్ హర్ మన్ ప్రిత్ సింగ్ చాహేల్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి మార్కెట్లోకి EZYGO ఎలక్ట్రికల్ టూవీలర్ వాహనాలు వచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రకాల మోడల్స్‌లలో సామాన్య ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ కంపెనీ ప్రస్తుతానికి రెండు రకాల మోడల్స్‌లలో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చిందని చెప్పారు. ఈ కంపెనీ వాహనం లక్ష రూపాయల విలువ ఉంటుందని, వినియోగదారుడు కొనుగోలు చేసిన తరువాత ప్రతినెలా 5000 రూపాయలు కంపెనీకి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె EZYGO కంపెనీ డీలర్ కాటసాని లక్ష్మీకాంత్ రెడ్డి, ఉమ్మడి హుస్సేన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, ఎస్ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి

వైభవంగా మహా కుంభాభిషేక మహోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో మహాకుంభాభిషేక మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ నెల16న ప్రారంభమైన మహాకుంబాభిషేక మహెూత్సవం నేటితో ముగిసింది. నేడు కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మహా స్వామి, శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్న సిద్దరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, పుష్పగిరి పీఠాధిపతి విద్యశంకర్ భారతి మహాస్వామి, కాశీ పీఠాధిపతి మల్లికార్జున విస్వారాధ్య శివాచార్య మహాస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శాంతి హోమం, పౌష్టిక హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం పునరుద్ధరించిన ఆలయాల్లో యంత్ర ప్రతిష్టలు, శివలింగ, నందీశ్వర ప్రతిష్టలు, శివాజీ గోపురంపై సువర్ణ కలశ ప్రతిష్టలు జరిగాయి. అన్ని చోట్ల ఏకకాలంలో నిర్వహవించారు. మహోత్సవంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్, కమిషనర్ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని శివాజీ గోపురం పునర్నిర్మాణం, ఆలయ ప్రాంగణంలోని కొన్ని ఉపాలయాల పునర్నిర్మాణం, పంచ మఠాలలోని మూడు మఠాల పునరుద్ధరణ, ఆయా ఉపాలాయాల్లోని మఠాలలో శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ట సందర్భంగా మహా కుంభాభిషేకం జరిపించారు. ప్రధాన ఆలయంలోని స్వామివారి గర్భాలయ విమానం, అమ్మవారి గర్భాలయ విమానం, నాలుగు దిక్కుల నాలుగు ప్రధాన గోపురాలు, అమ్మవారి ద్వార గోపురం, ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాల, పరివార ఆలయాల్లో మహా కుంభాభిషేకం జరిపించారు. క్షేత్రంలోని గంగాధర మండపం, ఆరామ వీరేశ్వరాలయం, అంకాలమ్మ ఆలయం, నంది గుడి, బయలు వీరభద్ర స్వామి ఆలయం, పాతాళగంగ మార్గంలోని ఆంజనేయ స్వామి ఆలయం, పాతాళేశ్వర ఆలయం, గంగా సదన్ వద్ద ఉన్న గణపతి ఆలయం, వేమారెడ్డి మల్లమ్మ మందిరం, పంచ మఠాలలో, సాక్షి గణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వర ఆలయం, ఇష్టకామేశ్వరి ఆలయాల్లో మహా కుంభాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొట్టు సత్యనారాయణ



మాట్లాడుతున్న విజయకుమార్ రెడ్డి

ఇంటర్ నుండే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి : విజయ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - పాణ్యం

ఇంటర్ చదువుతూ భవిష్యత్తుకు సంబంధించిన అవకాశాలపై అవగాహన కలిగి వుండాలని విజయానికేతన్ విద్యా సంస్థల అధినేత విజయకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులందరూ బాగా చదివి పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ పి.వి.రామన్ మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి పని చేస్తే దేనిలోనైనా విజయం సాధించవచ్చని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు జాషువా, శ్రీను, రమేష్, ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్ల రైతులకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని గోకులం షెడ్లు నిర్మించుకున్న రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామని ఏపీడీ అన్వరాబేగం, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఉపాధిహామీ పథకం పీడీ ఆదేశాల మేరకు గోకులం షెడ్ల బిల్లు మంజూరుపై రైతులతో విచారణ చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ మండలంలో 2018లో 116 మంది రైతులు గోకులం షెడ్లను నిర్మించుకున్నారన్నారు. వాటికి పశువైద్యశాఖ, ఎన్ఆర్ఆజీఎస్ శాఖల ద్వారా సగం బిల్లులు మంజూరు అయ్యాయన్నారు. మిగతా సగం బిల్లులు రాలేదని రైతులు జిల్లా ఎన్ఆర్ఆజీఎస్ పీడీకి విన్నవించుకున్నారని, వాటిపై విచారణకు ఆదేశించారని తెలిపారు.క్వాలిటీ కంట్రోల్ అధికారులతో రైతులతో విచారణ చేశామన్నారు. రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. రైతులు బెనిఫీసరీ కాంట్రీబ్యూషన్ క్రింద కొంతమంది రూ.15 వేలు, కొంతమంది రూ.18 వేలు చెల్లించామని, వాటిని కూడా తిరిగి ఇచ్చేలా చూడాలని అడిగార,ని వాటినికూడా మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానమని చెప్పారు. అన్ని నివేధికలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.



మాట్లాడుతున్న 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

- విజయవంతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : మార్చి 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్పివిఎస్ మురళీకృష్ణ, సీనియర్ సివిల్ జడ్జి శైలజలు కోరారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో బుధవారం పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 9న జరిగే జాతీయా లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ తగాదాలను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం అవుతాయని, ఈ విషయాన్ని కక్షిదారులకు పోలీసు అధికారులు అవగాహన కల్పించి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో టౌన్ సీఐ రమేష్ బాబు, ఎక్సైజ్ సీఐ చంద్రమణి, రూరల్ ఎస్సై నరసింహులుతో పాటు తాలూకాలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి పూజ

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఎస్ఓ సునీత ఆధ్వర్యంలో బుధవారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. పరీక్షలు సమీపిస్తుండటం తో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థినీలతో పాఠశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీలు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

5వ పేజీ తరువాయి.. వాటిని పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి జడ్పిటిసిలకు వివరించారు. పంటలకు ఒక తడి నీరు ఇవ్వాలని నందికొట్కూరు ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు హంద్రీ నీవా నుంచి నీటిని విడుదల చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడటం వల్ల కర్నూలు నంద్యాల జిల్లాల్లో పూర్తిగా తగ్గిపోయి తాగునీటి సమస్యలు ఏర్పడుతుందని , ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జలజీవన్ మిషన్ కింద ఎన్నడూ లేని విధంగా కర్నూలు జిల్లాకు రూ.530 కోట్లు నంద్యాల జిల్లాకు రూ.300 కోట్లు మంజూరయ్యాయని ఈ నిధులను వినియోగించి పనులను సక్రమంగా చేయాలని చైర్మన్ సూచించారు.

వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

అనంతరం జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ ల వార్షిక బడ్జెట్ 2024 - 2025 , సవరణ బడ్జెట్ 2023-2024 లను ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదాన్ని పొందారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా పరిషత్‌కు నిధులు వస్తున్నాయని తెలిపారు. గతబడ్జెట్‌ను ప్రస్తుత బడ్జెట్‌కు తేడాలను వివరించారు. 2022-23 లో రూ.12.17 కోట్లు, 2023 -24 లో 11.14 కోట్లు, 2024 -25 లో రూ.13 కోట్లు నిధులు కేటాయించామన్నారు. ఓల్డ్ జడ్పీ బిల్డింగ్ లను లీజుకి ఇచ్చే అంశంపై స్టాండింగ్ కమిటీలో చర్చించామని ఆ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని చైర్మన్ తెలిపారు.

మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు సన్మానం

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌కు, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, నందికొట్కూరు శాసనసభ్యులకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ అధ్యక్షతన సన్మానం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి ఎంపీ, ఎమ్మెల్యేల, సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి సహకారంతో రూ.150 కోట్లతో జగన్నాథ గట్టుపై క్లస్టర్ యూనివర్సిటీ వినూత్నమైన డిజైన్ లతో నిర్మించడం జరిగితోందని, ఇదే ప్రదేశంలో దాదాపు 250 ఎకరాల స్థలం లో నేషనల్ లా యూనివర్సిటీని నిర్మించడానికి త్వరలో ముఖ్యమంత్రివర్యులు భూమి పూజ చేయనున్నారని చైర్మన్ తెలిపారు.



మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి

ఘనంగా మాతృ భాషా దినోత్సవం



నంద్యాల : రమణమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నంద్యాల

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించు కొని పరవస్తు చిన్నయ సూరి సాహితీ సమితి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మాతృభాషా దినోత్సవ వేడుకలు పద్య కవి, గండ పెండేర గ్రహీత వైష్ణవ వేంకట రమణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రమణమూర్తి మాట్లాడుతూ తెలుగు వైభవానికి పద్యమే కారణమని, విద్యార్థులు పద్యాలు రాయడం నేర్చుకోవాలన్నారు. ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ నేడు తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై, పిల్లలపై ఉందన్నారు. కవి మాబుబాషా మాట్లాడుతూ తెలుగు మాటల తీయదనాన్ని జానపద గేయాల ప్రాముఖ్యతను వివరిస్తూ చక్కని పాటలను పాడి అలరించారు. రిటైర్డ్ హెచ్‌ఎం ప్రసాద్ మాట్లాడుతూ అచ్చమైన తెలుగు పదాలతో పిల్లలు మాట్లాడాలని కోరారు. అనంతరం వారిని పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ప్రముఖులచే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పరిపాలన అధికారి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **డోన్ :** మాతృభాషను ఎప్పటికీ మర్చిపోవద్దని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.వెంకటసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం అధ్యక్షతన అమ్మ భాష కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను గుర్తుచేసుకుంటూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నెహ్రూనగర్ హైస్కూల్ హెచ్‌ఎం సురేష్ బాబు, తెలుగు ఉపాధ్యాయులు దేవేంద్రప్పలు హాజరై మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర తెలుగు వారిదైతే, భాష కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర బంగ్లాదేశ్ ప్రజలదని తెలిపారు. అనంతరం సురేష్ బాబు, దేవేంద్రప్పలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాధ, లీలావతమ్మ, ఆదినారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకట రమణ, సుబ్బారెడ్డి, రవిశేఖర్, వెంకట లక్ష్మి, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయ సుబ్బరాయుడు, శివన్న, బాబు, సురేష్,రమేష్, సంజీవరెడ్డి, భారతి, మునిరాజు, ప్రసాద్ రావు మహేష్ అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని చైతన్య భారతి ఉన్నత పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకులు, అపుస్మ ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ అనురాధ, నంద్యాల డివిజన్ అపుస్మ అధ్యక్షుడు అమీర్ భాష హాజరై తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల వేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృ భాషను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ చంద్రకళ, డైరెక్టర్ చంద్ర మౌళి, హెచ్‌ఎం రసూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఆర్ సునీత, సంచాలకులు డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా కలిసి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అలయన్స్ క్లబ్ సంస్థ ప్రధాన అధికారి డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. మాతృ భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. కెవిఆర్ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ఎస్ఎం.బాషా, ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. **రుద్రవరం :** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన కిరణ్ కుమార్ , వెంకట రమణ అధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు జాన కిరణ్ కుమార్ మాట్లాడారు.



డోన్ : సురేష్ బాబుని సన్మానిస్తున్న పాతపేట పాఠశాల ఉపాధ్యాయ బృందం



చాగలమర్రి : మాట్లాడుతున్న ఎంఇఒ అనురాధ



నందికొట్కూరు : ముఖ్య అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లే : ఎమ్మెల్యే



ఆళ్లగడ్డ : వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లే అని శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో సేవ వజ్ర, సేవ రత్న, సేవ మిత్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వాలంటీర్ల సేవలు అనిర్వచనీయమన్నారు. తిరిగి ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో టిడిపి కూడా వాలంటీర్ల సేవలను కొనసాగిస్తామని చెబుతున్నారన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పారని వారి పాలనలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా సిఫార్సు చేసుకున్న వారికే సంక్షేమ పథకాలు అందేవని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండానే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా వాలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ రమేష్ బాబు, మున్సిపాలిటీ బాలస్వామి, ఉప మండల అధ్యక్షులు నాసారి ప్రసాద్, జెడ్పిటిసి లక్ష్మీదేవి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, తాసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ గోట్లురు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, వైకాపా నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని కెవిఆర్ గార్డెన్ నందు వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్ పాల్గొన్నారు. అనంతరం వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, కౌన్సిలర్ లు జె.రాధిక, హామీద్ మియ్యా, చాంద్ భాష, మానపాడు అశోక్, రవూఫ్, కాటెపోగు చిన్న రాజు, చెరుకు సురేష్, షేక్ నాయబ్, లాలు ప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా స్థానిక టౌన్ హాల్ నందు నంద్యాల టౌన్ పరిధిలోని వార్డు సచివాలయాల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, నగదు అందజేశారు. వాలంటీర్ల సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ఏపీఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, శిల్పా మహిళా సహకార్ చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి, ఏపీ ఎమ్మెస్ ఎంఈ డైరెక్టర్ కాజీ అబుల్ కలం, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టివి రమణ, వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటి వారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. సున్నిపెంట స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీశైలం మండలంలో పురస్కారాలకు ఎంపికైన వాలంటీర్లకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్, సచివాలయ కన్వీనర్లు ఆటో మల్లి, దమయంతి, సరస్వతి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు ఎంఏ రజాక్, భరత్ రెడ్డి, గుండయ్య యాదవ్, పాపారావుతో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.



శ్రీశైలం ప్రాజెక్టు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా



నంద్యాల : వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

అసంపూర్తి పనులతో ప్రారంభోత్సవాలు

- ప్రజలను మోసగిస్తున్న మంత్రి బుగ్గన

- డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

ఆర్థికమంత్రి బుగ్గన అసంపూర్తి పనులతో హడావిడి ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆరోపించారు. గుండాల గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం పూర్తి కాకుండానే ఆర్థికమంత్రి బుగ్గన ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారంటూ తప్పు పట్టారు. బుధవారం డోన్ మండలం గుండాల గ్రామంలో టిటిడి కళ్యాణ మండపంను ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ మంత్రి బుగ్గన రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే హడావిడి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. సంవత్సరం కిందట భూమి పూజ చేసి ఈ నెల 17న 40 శాతం పనులు పూర్తి కాకపోయినా ప్రారంభోత్సవం చేసి ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఇలా ప్రారంభోత్సవాలు చేపిస్తున్న టిటిడి అధికారులు, ఎండోమెంట్ అధికారులపై న్యాయపరంగా ముందుకు పోతామన్నారు. ప్రారంభోత్సవం శిలాఫలకంలో మాజీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి పేరుకు ముందు ఎమ్మెల్సీగా పెట్టడంపై టిటిడి అధికారుల తప్పిదాలపై న్యాయపరంగా పోతామన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో చెరువులు నింపే కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేయించినా ఇప్పటి వరకు చెరువులకు నీళ్ళు రాలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం, డోన్ నుండి తాను గెలవడం ఖాయుని ధీమా వ్యక్తం చేశారు. డోన్‌లో హాస్పిటల్, కూరగాయలు మార్కెట్, కంబగిరి స్వామి గుడి నిర్మాణం పూర్తి చేయలేదని, అసంపూర్తితో ఉన్న పనులను పూర్తి చేసే బాధ్యత తనదన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, సీనియర్ నాయకులు దేవరబండ వెంకట నారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, బీసీ సెల్ కమిటీ జిల్లా నాయకులు జయ్యన్న, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, యాపదిన్నే సర్పంచ్ రామిరెడ్డి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అజీజ్, డోన్ నియోజకవర్గ రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, తెలుగుయువత మండల అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్, ఐ టిడిపి వినయ్ చౌదరి, తెలుగుయువత కమిటీ నాయకులు సుధాకర్, నాయకులు గోపాల్, వేంకటేశ్వర రెడ్డి, బబ్లూ యాదవ్, రంగనాయకులు, వీరాంజి, ఎర్రిస్వామి, వలిభాష, బాలకృష్ణ, రమేష్, రాంమోహన్, వేంకటేష్, గోవిందు, రంగస్వామి, శ్రీను, జగన్, జయవర్ధన్, హుసేన్ భాష,మోహన్ గౌడ్, రామయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



పూర్తి కాకుండా ప్రారంభోత్సవాలు చేసిన వాటిని ప్రజలకు చూపిస్తున్న డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి


గ్రామ పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి - చాగలమర్రి : గ్రామ పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్‌సిఎం పాఠశాల ఆవరణంలో చాగలమర్రి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం ప్రభుత్వాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తమ బతుకులు మారుతాయని ఆశించిన కార్మికులకు నిరాశే ఎదురవుతుందని అన్నారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్న పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వాలు విఫల మవుతున్నాయని చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యావరణాన్ని కాపాడుతూ, ప్రజలను అంటు రోగాల బారిన పడకుండా సేవలు చేస్తున్న పంచాయతీ వర్కర్ల పనిని నేటికీ ప్రభుత్వాలు గుర్తించకపోవడం దారుణమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, టెండర్ విధానం రద్దు చేసి గ్రామ పంచాయతీల ద్వారానే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బాబు, వేదాంత్, జాన్, రాజు, రాములమ్మ, ఆది లచ్చుమ్మ, ప్రభు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కలంపై దాడి సిగ్గుచేటు

5వ పేజీ తరువాయి.. జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్యన్నారు జనసేన నాయకులు పి.సుధాకర్, విశ్వనాథ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి రౌడీ పాలనకు చమర గీతం పాడాలన్నారు. శంకరయ్య మాట్లాడుతూ వాస్తవాలను బయట పెట్టె ధైర్యం పత్రికలకే ఉంటుందని, అలాంటి జర్నలిజాన్ని కాపాడాలన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మౌలాలి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కాకర్ల శివ, పట్టణ కార్యదర్శి జగన్ మోహన్ మాట్లాడారు. జర్నలిస్టులపై, పత్రికల ఆఫీస్‌లపై రాజకీయ నాయకులు దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ముకుమ్మడి దాడులను సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు శివ కష్ణా యాదవ్ ఖండించారు. కాటసాని అనుచరులను కర్నూలు జిల్లా ఎస్పీ స్పందించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని దాడులను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాంద్ర గుర్రప్ప, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్ల నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కుమార్, నాయకులు మధు, కిరణ్ వినీత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనుంజయ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాంబాబు, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, నాయకులు వినోద్, మా బాషా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి బాల వెంకట, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు మస్తాన్, ఎపిడబ్ల్యుజెఫ్ కోశాధికారి మస్తాన్, సభ్యులు సూరబోయిన సుబ్బరాయుడు, శ్రీనివాసులు, జాషువా, జాకోబ్ తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** పాత్రికేయులపై, కార్యాలయాలపై దాడులు చేయడాన్ని నిరసిస్తూ మండల పాత్రికేయులు తహసీల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందించారు. సురేష్, సుధాకర్ రెడ్డి, రహంతుల్లా, గఫుర్, వంశీ, ఎస్ఎం బాషా, రమేష్ పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీఎంఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఎదురుగా కర్నూల్-గుంటూరు రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జోసఫ్ చంద్రశేఖర్, డేవిడ్ రాజ్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ రణదీర్, ఎమ్మార్పీఎస్ నాయకులు దర్గయ్య తదితరులు మాట్లాడారు. అంతకుముందు జగద్గురు మఠం నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి సిఐ నాగభూషణంకు వినతి పత్రాలు అందజేశారు. **వెలుగోడు :** పట్టణంలోని పొట్టిశ్రీరాములు సెంటర్లో ఏపియుడబ్ల్యుజె, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి రాస్తోరోకో చేపట్టారు. అనంతరం ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహశీల్దార్ విజయ కుమారికు వినతిపత్రం అందజేశారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రఘు రాముడు యాదవ్, సిపిఎం నాయకులు రాజశేఖర్, నాగేంద్రుడు, టిడిపి నాయకులు హిదయతుల్లా, డా.జాకీర్, ఖలీలుల్లా, అమీర్‌హంజా, జనసేన నాయకులు శాలు బాషా, ఎస్‌డిపిఐ నాయకులు హుసేన్ బాషా, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, సిఐటియు నాయకులు రఫీ, ఎస్డీపిఐ జిల్లా ఉపాధ్యక్షుడు లింకన్ రాజు, విలేకరులు రషీద్ ఖాన్, చంద్ర శేఖర్, రాఘవేంద్రరావు, గోగుల రాము పాల్గొన్నారు. **బనగానపల్లె :** బేతంచెర్ల భారత్ బేకరీ సర్కిల్ వద్ద జర్నలిస్ట్ సంఘం, వామపక్ష, టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్ట్ సంఘం నాయకులు వెంకటరాముడు, లక్ష్మయ్య, సుబ్బరాయుడు, వేణుగోపాల్, వెంకటేశ్వర గౌడ్, బండ రాముడు, మద్దిలేటి, సుమంత్, సిపిఎం సీనియర్ నాయకుడు ఎల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, ఉదయ్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య, షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి, జనసేన కార్యదర్శి మద్దిలేటి, టిడిపి నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, మాజీ జెడ్పిటిసి జాకిర్ల బేగ్, రాష్ట్ర క్రిస్టియన్ అధ్యక్షులు మేకల నాగరాజు, ఎస్సీ సెల్ నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి రూబెన్, సుధాకర్, జవాజి భాస్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** బనగానపల్లె పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ రవీంద్రారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జవహార్, కార్యదర్శి షాషావలి, మండల గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి, అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి రాజేష్, వెంకట రాముడు, నగేష్, రమణ, సుబ్బయ్య, ఓబులేష్, శ్రీకాంత్, వేణుగోపాల్ రెడ్డి, బాలయ్య, దస్తగిరి, వెంకట రాముడు, సుధాకర్ పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యం తహశీల్దార్ కార్యాలయంలో అధికారికి విలేకరులు వినతి పత్రం సమర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, విలేఖరులు శ్రీనివాసులు, వేణు, రంగస్వామి, ఇప్ప సుధాకర్, రవి, టిడిపి నాయకులు లాయర్ బాబు, రంగ రమేష్, ఖాదర్, ప్రజాసంఘాల నాయకులు వెంకటాద్రి పాల్గొన్నారు. **గడివేముల :** గడివేముల బస్టాండ్ సమీపాన నిరసన చేపట్టి ఎస్సై వెంకట సుబ్బయ్యకు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సంఘం, టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి సీతారాం రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, హర్షవర్ధన్, మహమ్మద్ సలహా, మస్తాన్, వెంకటసుబ్బయ్య, శ్యాంసుందర్ రెడ్డి, ముజీబ్, మహబూబ్బాషా, శ్రీధర్, రాజేష్, చంద్ర, లివి కుమార్ పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** కర్నూలులో ఈనాడు కార్యాలయపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజు డిమాండ్ చేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఉప తహశీల్దార్ రాజీవ్ రెడ్డికి, డిఎస్‌పి షేక్ షర్ఫుద్దీన్‌లను జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలు సమర్పించారు. సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సర్దార్, ప్యాపిలి ప్రసాద్, మొహిద్దిన్, టీవీఎస్‌వి ప్రసాద్, సురేష్, బాషా, హుస్సేన్ బాషా, కిరణ్, అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ పాల్గొన్నారు. **అఖిల భారత న్యాయవాదుల సంఘం :** నిజాలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని అఖిల భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు యస్. రమణయ్య, సీనియర్ న్యాయవాది బి.శివ్రసాదరావురావు లు తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని సీనియర్ న్యాయవాది శివ్రసాదరావు రావు కార్యాలయంలో వారు మాట్లాడారు. న్యాయవాదులు సుబ్బయ్య, శ్రీనివాసులు, సుదర్శన్ , నరసయ్య, చందన, లత, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ అసోసియేషన్ :** జర్నలిస్టులపై, మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం తగదని, దాడులు చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హీరో కన్స్ట్రక్షన్ అధినేత శెట్టి విజయకుమార్, రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, రాయల్ కాప్స్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యువ పొలిటికల్ అధ్యక్షులు అంగం శివ రాయల్ డిమాండ్ చేశారు. **మహానంది :** పత్రిక కార్యాలయాలపై, జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామికం, అనైతికం, పిరికిపందల చర్య అని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోటకొండ భాష, మద్దిలేటి, రమణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి గాంధీ సెంటరులో టిడిపి, బీసీ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. టిడిపి నంద్యాల బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, నాయకులు వీరంరెడ్డి భాస్కర్రెడ్డి, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబాబాషా, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు కనేని జీబులేసు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కామిశెట్టిరమేష్, శంకరసుబ్బారావు, మధు, బాలకష్ణ యాదవ సంఘం నాయకులు రంగనాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బ్రహ్మయ్య ఆచారి, ఎరుకల సంఘం నాయకులు వెంకటయ్య, రమణ, పాల్గొన్నారు.

దాడులను అరికట్టాలి



డోన్ : జర్నలిస్టులపై, పత్రికా కార్యాల యాలపై దాడులను అరి కట్టాలని ఎపియుడబ్ల్యుజె సీనియర్ నాయకులు డి.ఖాదర్‌బాష ఆధ్వర్యంలో డోన్ పట్టణ ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి పొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం, మంగళవారం కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.ఎపియుడబ్ల్యుజె నాయకులు పాల్గొన్నారు



ఆత్మకూరు : మాట్లాడుతున్న నాయకులు



వెలుగోడులో..



బనగానపల్లెలో...



ఆళ్లగడ్డలో మాట్లాడుతున్న న్యాయవాదులు



గడివేములలో...